జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం | 7 | నవంబర్ | 2024 ◆ పేజీలు : 7

## సమగ్ర కుటుంబ సర్వేలో...
# జిల్లాలోని ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలి



*కరీంనగర్ బ్యూరో, నవంబర్ 6 (ప్రజాజ్యోతి)*

సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలి,జిల్లాలోని ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించి వివరాలు సేకరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కులగణనలో భాగంగా జిల్లాలో మూడు రోజులపాటు ఇళ్లకు స్టిక్కరింగ్ చేయనున్నారు.బుధవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఇళ్లకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను కలెక్టర్.. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), ట్రైనీ ఐఏఎస్ అజయ్ యాదవ్ పరిశీలించారు.తిమ్మాపూర్ మండలం

మిగతా 2 లో...

- మురుగు ఎత్తిన కరుణ చూపని పాలకులు
- చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులు
- ఏండ్లుగా పర్మనెంట్ కానీ కొలువులు
- ఎండనక వాననక పనిచేసిన పట్టించుకోని ప్రభుత్వాలు

# చెత్తలో... చిత్తవుతున్న జీవితాలు




2 లో..



◆ హుజూరాబాద్, ప్రజాజ్యోతి

ఎముకలు కొరికే చలిలోనైనా... ఎండైనా... వానైనా... వారి సేవలు కొనసాగుతూనే ఉంటాయి. తెల్లవారుజామునే వారు విధుల్లోకి చేరుతారు... రోడ్లన్నీ శుభ్రం చేసి మురికి కాలువలో మురుగును ఎత్తిన వారి జీవితాలు చెత్తలో చిత్తవుతున్న పాలకులు మాత్రం వారిపై కరుణ చూపడం లేదు. దుర్వాసన వెదజల్లుతున్న జంతువుల మృత కళేబరాలను ఎత్తివేస్తున్న వారిపై ప్రభుత్వాలు కనికరం చూపడం లేదు. మనం నిద్ర నుండి మేలుకోకముందే రోడ్లన్నీ శుభ్రం చేస్తున్న ఈ మట్టి మనుషులకు మాత్రం అన్నీ కష్టాలే... చెత్తపై కొత్త సమరం అంటూ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుతో అటు క్రికెటర్లు, సినిమా యాక్టర్లతో పాటు కోటీశ్వరులు చీపుర్లు పట్టి రోడ్లను ఊడుస్తూ దేశ పౌరుల సామాజిక బాధ్యతను గుర్తు చేస్తున్నారు.

## ధాన్యం కొనుగోళ్ళు సక్రమంగా జరిగే విధంగా చూడాలి

మిల్లర్ల సమస్యలు పరిష్కరిస్తాం...
జిల్లాలో పర్యటించిన ఇంచార్జీ కమిషనర్ ఆర్వీ కర్ణన్



2 లో...

## ప్రజాజ్యోతి ఎఫెక్ట్


ప్రజాజ్యోతి

ఆసుపత్రి ప్రచారానికి "ఆరోగ్యశ్రీ"




–ప్రజాజ్యోతి కథనానికి స్పందన
–బోర్డు తొలగించిన ప్రైవేట్ ఆస్పత్రి యజమాన్యం

*హుజురాబాద్, నవంబర్ 6, ప్రజా జ్యోతి :*

ప్రజాజ్యోతి కథనానికి స్పందించిన అధికారులు ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు. ఆసుపత్రి ప్రచారానికి "ఆరోగ్యశ్రీ"అనే శీర్షిక ప్రచురితమైన వార్తా కథనానికి స్పందించిన అధికారులు ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్లు చేయబడును అనే బోర్డును తొలగించాలని సదరు ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యానికి నోటీసులు జారీ చేయడంతో బుధవారం సదరు ఆసుపత్రి యాజమాన్యం ఆ బోర్డును తొలగించారు.

## సమగ్ర కుటుంబ సర్వేలో జిల్లాలోని ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలి

(మొదటి పేజీ తరువాయి...)

మహాత్మా నగర్ గ్రామపంచాయతీలోని ఆరో వార్డులో, చిగురుమామిడి మండలం రేగొండ పంచాయతీ పరిధిలోని పెద్దమ్మపల్లి గ్రామంలోని 13వ వార్డులో. చిగురుమామిడి మండల కేంద్రంలోని పదోవార్డులో ఇళ్లకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. సర్వే విషయంలో అనుమానాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు.సర్వేకు అవసరమైన వివరాలను అందుబాటులో ఉంచుకోవాలని ఇప్పుడే ఇంటి యజమానులకు చెప్పాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఎంపీడీవో టి.విజయ్ కుమార్, తహసీల్దార్ కె.విజయ్ కుమార్, కార్యదర్శి శ్రీవాణి, చిగురుమామిడి ఎంపీడీవో మధుసూదన్, ఆర్ఐ సంతోష్, కార్యదర్శులు అజయ్ కుమార్, రమేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ళు సక్రమంగా జరిగే విధంగా చూడాలి



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 6, (ప్రజాజ్యోతి)**

ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎటువంటి అవంతరాలకు తావు లేకుండా కొనుగోళ్లు సక్రమంగా జరిగే విధంగా చూడాలని ఇంచార్జీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ అధికారులను ఆదేశించారు.బుధవారం గంగాధర మండలం మధురా నగర్ లో ఐ.కి.పి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఐకేపీ సెంటర్లలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో సరిపడా ప్యాడి క్లీనింగ్ మెషిన్స్ అందుబాటులో ఉంచాలని, సెంటర్లలో వరి ధాన్యాన్ని క్లీనింగ్ చేసి కొనుగోలు చేయాలని తెలిపారు.రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల ధాన్యాన్ని వేగవంతం చేయాలని అలసత్వం వహించరాదని అధికారులకు ఆదేశించారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ట్రాన్స్పోర్ట్ చేయాలని అధికారులకు ఆదేశించారు కమిషనర్ ఆరబోసిన ధాన్యం యొక్క తేమ శాతాన్ని పరిశీలించారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ పాల్గొన్నారు.

# చెత్తలో చిత్తవుతున్న జీవితాలు

**హుజురాబాద్, నవంబర్ 6, ప్రజా జ్యోతి:**

ఈ మట్టి మనుషులు ఒళ్లంతా మట్టి పూసుకుని వెట్టి చాకిరి చేసిన ఈ పాలకులకు, ప్రభుత్వాలకు పట్టడం లేదు. చాలీచాలని వేతనాలు ఓవైపు, రెండు మూడు నెలలకు ఒకసారి వేతనాలు వస్తుండడంతో ఈ మట్టి మనుషుల వెతలు అన్ని ఇన్ని కాదు. ఇచ్చిందే పైకం... వచ్చిందే జీతం వచ్చిందే జీతంగా సౌకర్యాలకు దూరమై దుర్భర జీవితాలు గడుతున్నారు. గ్రామాలతో పాటు పట్టణాల్లో పంచాయితీ పారిశుధ్య కార్మికులు. ఏళ్ల తరబడి రెక్కలు ముక్కలు చేసుకున్నా... మురికి కాల్వల్లో రోతను ఎత్తి పోసినా... వారి శ్రమను గుర్తించే వారు గానీ, అయ్యో పాపం అనేవారు గానీ లేకుండా పోయారు.

**- మసక చీకట్లో... చీపుర్లు చేతపట్టి**

జనమంతా.. మగత నిద్రలో ఉంటే.. పారిశుధ్య కార్మికులు మాత్రం తొలికోడి కూయకముందే తమ విధులు నిర్వర్తిస్తుంటారు. చిమ్మ చీకట్లో... మేల్కొని చీపుళ్ళు పట్టిచేతబట్టి.. తట్టా... పార నెత్తినబెట్టుకొని.. వీధుల్లోకి అడుగులు వేస్తారు. వీధులన్నీ శుభ్రంగా ఊడుస్తారు. కాల్వల్లోని మురుగును సైతం ఓర్పుతో తొలగించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు వారంతా మురుగు పూసుకుంటారు. హుజురాబాద్ మున్సిపాలిటీలో సుమారు వంద మంది పైగా పారిశుధ్య కార్మికులు పని చేస్తున్నారు. ప్రతి రోజు పట్టణంలోని పలు వీధులు, మురికి కాల్వలు శుభ్రపర్చడం వీరి



విధి. ఈ క్రమంలో తెల్లవారక ముందే చలికి పలుకుతూ, వర్షంలో తడుస్తూ, ఎండకు ఎండకు తమ విధులను నిర్వర్తిస్తుంటారు. కుక్కలు, పందులు, పక్షులు, పిల్లులు లాంటి జీవాలు చనిపోయి దుర్గంధం వెదజల్లుతున్న ముక్కు మూసుకొని తొలగిస్తారు. ఒక్క మాటలో చెప్పాలంటే స్వచ్ఛభారత్ కార్యక్రమానికి మూలాలు వీరే.

**- బ్రతుకు భారమై...**

పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించే క్రమంలో పారిశుధ్య కార్మికులు అనారోగ్యం కొనితెచ్చు కుంటున్నారు. పారిశుధ్య కార్మికులకు సరిపడ సబ్బులు, కొబ్బరి నూనెను అందించాలి. దుమ్ము, దూళి నుండి రక్షణకోసం ఖాలకు మాస్కులు, చేతులకు గ్లోజులు అందజేయాలి.కనీసం ఏడాదిలో రెండు సార్లు వైద్యపరీక్షలు చేయించాలి. రెండు జతల దుస్తులు, రెండు జతల చెప్పులు ఇవ్వాలి.కానీ ఈ నిబంధనలు పూర్తిస్థాయిలో అమలైన దాఖలాలు లేవు. రెక్కలు ముక్కలు చేసుకునే ఈ కష్టజీవులకు నెలకు సరిపడ వేతనం రాకపోవడం, రెండు మూడు నెలలకొకసారి వేతనం అందిస్తుండడంతో కుటుంబాలు నడువక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే వీరికి ఉద్యోగ భద్రత కూడా లేదు. కాలుష్య వాతావరణంలో విధులు నిర్వర్తిస్తూ.. అనారోగ్యానికి గురై మృత్యువాత పడ్డ కార్మికులు ఎంతో మంది ఉన్నారు. మసక చీకటిలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు ప్రమాదాల బారిన పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి.గత కొన్ని రోజుల క్రితం రోడ్లను శుభ్రం చేస్తున్న క్రమంలో కారు ఢీకొని ఇద్దరు మహిళా కార్మికులు మృతి చెందారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఈ మట్టి మనుషుల బాధలను తీర్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరుకుంటున్నారు.

**- నెల రెండు మూడు నెలలకు ఒకసారి వేతనాలు వస్తున్నాయి**



**– గిన్నారపు మొగిలి, పారిశుద్ధ కార్మికుడు**

ఎండనక వాననక పనిచేస్తున్న మాకు రెండు మూడు నెలలకు ఒకసారి జీతం వస్తుండడంతో ఇబ్బందులు ఎ దుర్కొంటున్నాం. పందులు కుక్కలు ఎలుకలు చచ్చిపోయి మురుగువాసన వస్తున్న మూతులకు దస్తికట్టుకొని శుభ్రం చేస్తున్న మాపై పాలకులు కనికరం చూపడం లేదు.

**- సరిపడా వేతనాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం**



**– వేల్పుల సుకన్య, పారిశుధ్య కార్మికురాలు**

సరిపడా వేతనాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఇప్పటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని వేతనాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. చెత్త ఎత్తి మురుగు కాలువను శుభ్రం చేస్తున్న మాపై ప్రభుత్వాలకు కనికరం కలగడం లేదు. ఇప్పటికైనా నా బాధలు పట్టించుకోని మాకు సరిపడా వేతనాలు ఇవ్వాలి.

# 12న తెలంగాణ స్థానిక పత్రికల డిమాండ్లపై రాష్ట్రస్థాయి సదస్సు

**అక్రిడిటేషన్లు, ప్రకటనల కేటాయింపులో స్థానిక పత్రికలకు**

**తీరని అన్యాయం**

**డబ్ల్యూజేఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావి కంటి శ్రీనివాస్**

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 6, (ప్రజాజ్యోతి)**

కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో స్థానిక పత్రికల పట్ల వివక్ష కొనసాగుతోందని బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ అన్నారు.అక్రిడిటేషన్లు, రేట్ కార్డ్ విషయంలో తెలంగాణ స్థానిక పత్రికల యాజమాన్యాలకు అన్యాయం జరుగుతూ వచ్చిందని ఆరోపించారు.బుధవారం కరీంనగర్ డబ్ల్యూజేఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.స్వరాష్ట్రం ఏర్పడితే తమకు న్యాయం జరుగుతుందని స్థానిక పత్రికల యాజమాన్యాలు భావించాయని, అయితే గడచిన పదేళ్ల కాలంలో స్థానిక పత్రికల పరిస్థితులు మరింత దిగజారి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాజకీయ ప్రాపకంతో, పైరవీలతో కొందరు మాత్రమే పెద్ద పత్రికల ముసుగులో లబ్ధి పొందారని, విలువలతో నిత్యం పత్రికలు వెలువరిస్తున్న వారికి మాత్రం తీరని అన్యాయం జరిగిందని అన్నారు.

**12 న స్థానిక పత్రికల హక్కుల సాధనకై సదస్సు**

ఈనెల 12వ తేదీన హైదరాబాద్ నాగోల్ లోని శుభం కన్వెన్షన్ హాలులో




'తెలంగాణ స్థానిక పత్రికల యాజమాన్యాలు– అక్రి డిటేషన్లు– రేటు కార్డు' విషయంలో జరుగుతున్న అన్యాయాలపై రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ సదస్సులో స్థానిక పత్రికల యాజమాన్యాల నుండి సలహాలు, సూచనలు తీసుకొని వాటిని క్రోడీకరించి ఆ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకుపోనున్నట్లు చెప్పారు. స్థానిక పత్రికల యాజమాన్యాలకు గుర్తింపు, గౌరవం దక్కేంతవరకు డబ్ల్యూజేఐ పోరాడుతుందన్నారు.స్థానిక పత్రికలకు జరుగుతున్న అన్యాయాలను సరిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అనునిత్యం ప్రభుత్వంతో ప్రాతినిధ్యం జరుపుతామని స్పష్టం చేశారు.12వ తేదీన ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే తెలంగాణ స్థానిక పత్రికల యాజమాన్యాల సదస్సుకు, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో పత్రికలు నిర్వహిస్తున్న ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**రాష్ట్ర కమిటీ లోకి...**

వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, అక్రిడికేషన్ సమస్యల పరిష్కార కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా తాడూరు కరుణాకర్, యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా శివనాద్రి ప్రమోద్ కుమార్, రాష్ట్ర జాయింట్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బెజ్జంకి నరేష్ లను నియమిస్తూ నియామక ఉత్తర్వులు అందజేశారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలి అదనపు కలెక్టర్ డి.వేణు

సుల్తానాబాద్, నవంబర్ 6 (ప్రజాజ్యోతి)



జిల్లాలోని కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి, భూపతి పూర్ , ఎలిగేడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని , ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వివరాలు, వారు తీసుకువచ్చిన వడ్ల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, వడ్ల తేమశాతం ఎప్పటికప్పుడు రికార్డ్ చేయాలని ప్రమాణాల ప్రకారం 17 తేమ శాతం రాగానే వరి కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని, కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ పరిధిలోని కళాభారతిని సందర్శించిన

## నగర మేయర్ యాదగిరి సునీల్ రావు

**అధునీకరణ పనులను తనిఖీ చేసి పరిశీలన**

**కళాభారతి అధునీకరణ పనుల పై ఇంజనీరింగ్ అధికారులకు సలహాలు, సూచనలు**

**ప్రజలకు కల్పించాల్సిన వసతి, సౌకర్యాలకు అధికారులకు ఆదేశాలు**

**కలెక్టర్ ఆదేశాల మేరకు కళాభారతి అధునీకరణ పనులను చేపట్టిన నగరపాలక సంస్థ మేయర్**

**కళలను,కళాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా కళాభారతి అధునీకరణ పనులు**



కరీంనగర్ బ్యూరో,నవంబర్ 6(ప్రజాజ్యోతి)

కరీంనగర్ జిల్లాలో కళలను కాపాడుతూ కళాకారును ప్రోత్సహించడమే లక్ష్యంగా నగరపాలక సంస్థ పని చేస్తుందని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. బుధవారం రోజు నగరపాలక సంస్థ పరిదిలో గల కళాభారతిని ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మేయర్ యాదగిరి సునీల్ రావు సంధర్శంచారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేపట్టిన కళాభారతి పునరుద్దరణ పనులను తనిఖీ చేసి పరిశీలించారు. కళాభారతి లో చేయాల్సిన అధునీకరణ పనుల పై ఇంజనీరింగ్ అధికారులకు పలు సలహాలు సూచనలు చేస్తూ అందులో ప్రజలకు కల్పించాల్సిన వసతి సౌకర్యాల పై ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వేగవంతంగా పునరుద్ధరణ పనులు పూర్తి చేసి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీస్కోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ. మున్సిపల్ ఆవరణలో ఉన్న కళాభారతిని అధునీకరించి సంస్కృతిక కళలు, కార్యక్రమాలు జరిగేలా మల్లీ కళాభారతికి పుర్వవైభవం తీస్కోస్తామని అన్నారు. ఆదిశగా నగరపాలక సంస్థ ఇప్పటికే పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కళాభారతి అధునీకరణ పనులు ఇప్పటికే ప్రారంభం అయ్యాయని తెలిపారు. ఇందులో భాగంగానే ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కళాభారతిని సంధర్శించి పునరుద్ధరణ పనులను తనిఖీ చేసి పరిశీలించామని తెలిపారు. నగర ప్రజలకు సౌకర్యవంతంగా కళాభారతిని తీర్చిదిద్దాలని చేపట్టే అధునీకరణ పనుల పై పలు సలహాలు సూచనలు చేసి ఆదేశాలు కూడ జారీ చేశామని స్పష్టం చేశారు. జిల్లా కళలకు జీవం పోసి కళాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో నగరపాలక సంస్థ ఇప్పటికే నగరంలోని ఎస్ ఆర్ ఆర్ కళాశాల ఆవరణలో నూతనంగా అమృత వర్షినీ ఆడిటోరియం నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అమృత వర్షినీ ఆడిటోరియం అభివృద్ధి దశలో ఉందని తెలిపారు. నూతన ఆడిటోరియం నిర్మాణం చేపట్టినప్పటికీ కళాభారతి కి మల్లీ పూర్వ వైభవం తెచ్చేందుకు పునరుద్ధరణ పనులను చేపట్టామని వెల్లడించారు. అధునీకరణ పనుల వేగవంతం, కళాభారతి లో కల్పించాల్సిన వసతులు, సౌకర్యాల పై నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు చేశామని తెలిపారు. పునరుద్ధరణ పనులు చేస్తున్న కళాభారతి లో అధునిక పద్దతిలో స్టేజ్ నిర్మాణం, 400 కెపాసిటితో సీటింగ్ అరేంజ్ మెంట్స్, బ్యాగ్రౌండ్, సౌండ్ సిస్టం, సీలింగ్ నిర్మాణం, ఫ్యాన్లు లాంటి తదితర వసతులు సౌకర్యాలతో చక్కటి వెంటిలేషన్ తో కూడిన కళాభారతిని తీర్చిదిద్దాలని అధికారులను కోరారు. అంతే కాకుండా గతంలో ఉన్నదాదాపు 20 ఏయిర్ కండిషన్‌లను వినియోగంలోకి తేవాలన్నారు. స్త్రీ, పురుషులకు వేరు వేరుగా మరుగు దోడ్ల సౌకర్యం కల్పిస్తూ మేకప్ రూంను కూడ అధునీకరించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కళాభారతిని పూర్తి స్థాయిలో అందంగా తీర్చిదిద్ది వినియోగం లోకి తెచ్చేందుకు అవసరమైన అదనంగా నిధులను కేటాయించాలని జిల్లా కలెక్టర్ ను కోరుతామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కేటాయించిన నిధులు సరిపోకుంటే మరి కొన్ని నిధులను నగరపాలక సంస్థ నుండి వెచ్చించి కళాభారతిని అందంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. జిల్లాలోని కవులు, కళాకారులు, గేయ రచయితలు, గాయకులు, నాటక రంగ కళాకారులు ఇతర చలన చిత్ర జూనియర్ ఆర్టిస్టులు వినియోగించుకునేలా కళాభారతిని పూర్తి స్థాయిలో అధునీకరించి అందిస్తామని తెలిపారు. కరీంనగర్ జిల్లాలోని కళలకు జీవం పోసి కళాకారులకు మంచి ప్రోత్సాహం అందిస్తూ జిల్లా కళామతల్లిని కాపాడుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ తుల శ్రీదేవి చంద్రమౌళి నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రొడ్డ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల టోర్నమెంట్ కు ఎంపిక

చొప్పదండి, నవంబర్ 6 (ప్రజాజ్యోతి):

చొప్పదండిమండలంరుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల టోర్నమెంట్ కు ఎంపికైనట్లు స్కూల్ డైరెక్టర్ కెసి రావు తెలిపారు. కరీంనగర్ లో బుధవారం జరిగిన జిల్లా స్థాయి పోటీలలో విజయం సాధించారని పేర్కొన్నారు. అండర్ 14 విభాగంలో నలుగురు విద్యార్థులు సిద్దు, చరణ్జిత్, హిమాన్షు, కార్తికేయ ఎంపికయ్యారు. కాగా అండర్ 17 విభాగంలో శ్రీవత్స, అరవింద్, రాము, పాల్ సురేష్, శివ, అభిలాష్, హేమంత్, మనోహర్, చంద్రశేఖర్, రామ్ చరణ్, వర్మ, అకిరానంద్, సిద్దార్థ, అనిల్ కుమార్ ఎంపికయ్యారు. మొత్తం 19 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని డైరెక్టర్ వివరించారు. విజయం సాధించిన విద్యార్థులందరినీ ఆయన అభినందించారు. రాష్ట్రస్థాయి టోర్నమెంట్ లో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు.




# సర్వేలో కురుమ అని రాయించండి

చొప్పదండి, నవంబర్ 6 (ప్రజాజ్యోతి):



కుల గణన సర్వేలో కురుమలు అన్ని వివరాలు ఇవ్వాలని జిల్లా కురుమ యువ చైతన్య సమితి కార్యదర్శి రాజన్న తిరుపతి ఒక ప్రకటనలో కోరారు. కులం కురుమ అని, బిసి బి గ్రూప్ అని రాయించాలి. ప్రతి గ్రామంలో కురుమ యువకులు సంఘం దగ్గరికి అందరిని పిలిచి వివరాలు ఎలా ఇవ్వాలో తెలపాలని అన్నారు. కొందరు అవగాహన లేక కురుమ, గొల్ల ఒకటే అనుకుంటున్నారని, యాదవ్ అని కాకుండా కురుమ అని రాయించాలని పేర్కొన్నారు. ఈ మేరకు గ్రామాల్లో కురుమలను ఆయా సంఘాలే చైతన్యపరచాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆర్డీవోకు వినతి

హుజురాబాద్, నవంబర్ 6, ప్రజాజ్యోతి:



హుజూరాబాద్ పట్టణంలోని సైదాపూర్ రోడ్డు లో గల ఎస్ ఆర్ ఎస్ పి ప్రధాన కాలువను ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిని కొంత మంది ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ హుజూరాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డీవోకు ఫిర్యాదు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హుజురాబాద్ పట్టణ నడిబొడ్డున ఉన్నటువంటి ఎస్సారెస్పీకి సంబంధించిన ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది ఆక్రమించుకొని ఇండ్లు నిర్మాణాలు చేపడుతున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికే చాలా వరకు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మాణాలు పెట్టారని అన్నారు. ఈ ఈ విషయాన్ని మున్సిపల్ అధికారులు పట్టించుకోక పోవడంతో యదేచ్ఛగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని పలు నిర్మాణాలు చేపడుతున్నారని అట్టి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని అక్రమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. తక్షణమే సదురు నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ భూమిని కాపాడాలని లేని పక్షంలో ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్, సంబంధిత ఉన్నతాధికారులతో పాటు సంబంధిత శాఖ మంత్రికి ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమిని ప్రజల అవసరాలకు గాని, వివిధ శాఖల కార్యాలయాలకు కేటాయిస్తే నియోజకవర్గ ప్రజలకు మేలు కలుగుతుందని తెలిపారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థి ఎంపిక



చొప్పదండి, నవంబర్ 6 (ప్రజాజ్యోతి):

ఈనెల 8వ తేదీ నుండి యధాద్రి జిల్లా భువనగిరిలో లో జరిగే అండర్ – 14 రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ కబడ్డీ టోర్నమెంట్ లో పాల్గొనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) చొప్పదండి విద్యార్థి టీ. తరుణ్ కుమార్ (8 వ తరగతి) ఎంపికైనాడని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు కృష్ణ తెలిపారు. ఈనెల రెండవ తేదీన హుజురాబాద్ లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీఎంపిక పోటీలలో పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగింది. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలో పాల్గొనే టీ తరుణ్ కుమార్ ను, ఇతనికి శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు కే. కృష్ణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీలో రాణించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు ఈ విద్యార్థిని అభినందించారు

# దళితులకు అండగా ఉంటా...

**– దళిత బంధు ఇవ్వకుంటే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను నియోజకవర్గంలో తిరగనివ్వం**

**– రైతు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేయాలి**

**– హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



*హుజురాబాద్, నవంబర్ 6, ప్రజా జ్యోతి:*

దళిత బంధు విషయంలో తన ప్రాణం పోయిన తల తెగిన దళితులకు అండగా ఉంటానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం హుజురాబాద్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసం పైలట్ ప్రాజెక్టుగా దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి హుజురాబాద్ లోని సుమారు 20వేల కుటుంబాలను ఆదుకున్నారని అన్నారు. రెండో విడత దళిత బంధు డబ్బులు వారి అకౌంట్లో ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అకౌంట్లను ఫ్రీజ్ చేసి దళితులను దగా చేస్తుందన్నారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ తో పాటు తనపై కూడా కాంగ్రెస్ నాయకులు కావాలని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే అసెంబ్లీ సమావేశాలు పలుమార్లు దళితబంధు పై ప్రభుత్వాన్ని నిలదీశానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రి బట్టి విక్రమార్క దళిత బంధు రెండో విడత ఎందుకు ఆపుతున్నారు చెప్పాలని ఆయన ప్రశ్నించారు.

దళిత బంధు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేస్తుందని, వెంటనే నియోజకవర్గంలోని దళితులందరికీ రెండో విడత దళిత బంధు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 9న తాను హుజురాబాద్ లోని ఇంటి వద్ద టెంట్ వేసుకొని ఉంటానని, దళిత బంధు రెండో విడత రాని వారంతా వచ్చి తమ దరఖాస్తులు నేరుగా ఇవ్వాలని సూచించారు. దరఖాస్తులను కలెక్టర్ వద్దకు స్వయంగా తానే తీసుకువెళ్లి కలెక్టర్ కు అందజేస్తానన్నారు. ఈనెల 20 లోపు దళితులందరికీ రెండో విడత దళిత బంధు ఇవ్వకుంటే కాంగ్రెస్ నాయకులను ప్రజాప్రతినిధులను నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పండించిన పంటను కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంటను కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వంపై నమ్మకం లేకపోవడంతో ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయించి ధాన్యాన్ని అమ్ముకుంటున్నారని అన్నారు. ఒక్కో రైతు క్వింటాల్ పై 900 రూపాయల వరకు నష్టపోతున్నారని అన్నారు.

రెండు లక్షల రుణమాఫీ చేశామంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం 40 శాతం మందికి మాత్రమే రుణమాఫీ చేశారని, మిగిలిన 60 శాతం రైతులకు వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సన్నవడ్లను గుర్తించేందుకు కొత్తగా మిషన్లు తీసుకువచ్చి దానిలో ఒక గింజను వేసి నిర్ధారించడం ఎంతవరకు సరైందని ఆయన అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో 90 శాతం దొడ్డు వడ్లనే పండిస్తారని అన్నారు. రైతులను రుణమాఫీ, బోనస్, రైతు బీమా, రైతు భరోసా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దిగముంచిందన్నారు. రైతులు ప్రభుత్వానికి అమ్మిన వడ్లకు కూడా డబ్బులు ఇస్తారో లేదో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అలాగే పత్తి పండించిన రైతులకు కూడా 7000 నుంచి 7500 ఇస్తామని చెప్పిన ప్రభుత్వం కనీసం 5000 కూడా ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులను అన్ని విధాల ఆదుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, నాయకులు కౌన్సిలర్లు అపరాధ ముత్యం రాజు, తాళ్లపల్లి శ్రీనివాస్ కొండ్ర నరేష్, తొగరు సదానందం, మారెపల్లి సుశీల, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి ఏఎస్సైగా ఈదునూరి స్వామి

**–ఏఎస్సైగా పదోన్నతి పొంది బాధ్యతలు స్వీకరించిన స్వామి**





*రామగిరి, నవంబర్ 06 (ప్రజాజ్యోతి):*

రామగిరి ఏఎస్సైగా ఈదునూరి స్వామి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన ఆయన 1989 సంవత్సరంలో కానిస్టేబుల్ గా విధుల్లో చేరి మల్లాపూర్, కాటారం, కథలాపూర్, బసంత్ నగర్, కమాన్ పూర్ పీఎస్ లలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించారు. అనంతరం 2014 లో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. అనంతరం పెద్దపల్లి ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న సమయంలో ఆయనకు ఏఎస్ఐగా పదోన్నతి కల్పించి రామగిరి పోలీస్ స్టేషన్ కీ ఏఎస్ఐగా బదిలీ చేశారు. బుధవారం ఏఎస్ఐగా పదవి బాధ్యతలు చేపట్టిన స్వామికి, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోశం, మాజీ ఎంపీటీసీ కోప్పుల గణపతి, దర్ముల వెంకటేష్, శ్రావణ్ లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## పారిశుధ్ధ్య పనులు పరిశీలించిన డిఎల్పీఓ



*ముత్తారం, నవంబర్ 06 (ప్రజా జ్యోతి )*

మండలంలోని కేశనపల్లి గ్రామాన్ని బుధవారం రోజు డిఎల్పిఓ సతీష్ ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామంలోని పారిశుధ్ధ్య పనులు తనిఖీ చేసి గ్రామపంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు అనంతరం పంచాయతీ రికార్డులు పరిశీలించారు. కార్యదర్శి రాజేందర్, గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## బదిలీపై వెళ్లిన పిడి విష్ణువర్ధన్ కు ఘన సన్మానం

**★ 11సంవత్సరాలుగా పాఠశాలలో సేవలు..**



*సైదాపూర్, నవంబర్ 06: (ప్రజాజ్యోతి ):*

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం సోమవారం మోడల్ స్కూల్ లో ఫిజికల్ డైరెక్టర్గా పనిచేసిన ఉయ్యాల విష్ణువర్ధన్ మానకొండూరుకు బదిలీపై వెళ్లగా బుధవారం మోడల్ స్కూల్ లో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విష్ణువర్ధన్ గత 11సంవత్సరాలుగా ఫిజికల్ డైరెక్టర్గా పాఠశాలలో పనిచేసే తమ అమూల్యమైన సేవలు అందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పైడిమల్ల సుశీల తిరుపతి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎస్ఎంసి చైర్మన్ అనగోని రమేష్, మోహన్ రావు, పాకాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిగురు మధుసూదన్ రావు పేరున వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవం

**సేవ చేయాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలి**

**మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ..**

*ముత్తారం, నవంబర్ 06 (ప్రజాజ్యోతి )*



మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామంలో స్వర్గీయ చిగురు మధుసుధన్ రావు 15వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు చిగురు విద్యా సాగర్ రావు గ్రామస్తుల సౌకర్యార్థం కొరకు నిర్మించిన వాటర్ ట్యాంక్, పశువుల దాహర్తీ తీర్చేలా నిర్మించిన ట్యాంకును ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో అనేక మంది తమ తల్లిదండ్రుల పేరిట సామాజిక, స్వచ్ఛంద సేవలు చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. అయితే కొంతమంది తల్లిదండ్రులను పట్టించుకోకుండా వదిలివేస్తున్న సంఘటనలు అక్కడక్కడా జరుగుతున్నాయని అన్నారు. తల్లిదండ్రులను ప్రేమించడం, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని, తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడంలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. అడవిశ్రీరాంపూర్ వాసులకు తాగునీటి సమస్య తీర్చడంతో పాటు అనేక విధాలుగా ఉపయోగపడే విధంగా తన తండ్రి స్మారకంగా విద్యాసాగర్ రావు వాటర్ ట్యాంకు నిర్మించడం చాలా గొప్పవిషయమని, ఆయన ఆలోచన స్ఫూర్తిదాయమకమన్నారు. ప్రతి ఒక్కరు కన్నవారి పేరున సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలని పుట్టమధుకర్ తెలిపారు. అనంతరం ఇటీవల చనిపోయిన వారి కుటుంబాలని పరామర్శించారు. అడవి శ్రీరాంపూర్ లో గాదర్ల హరీష్, రామగిరి స్వామి భోగం మల్లేశ్వరి, బేస్కుల సమత, పొలం మొగిలి, కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య, మాజీ పి.ఎస్సీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి, మండల మహిళా అధ్యక్షురాలు పప్పు స్వరూప చంద్రమౌళి, మాజీ సర్పంచ్ నూనె కుమార్, రాజిరెడ్డి, పోతిపెద్ది రమణారెడ్డి, డాక్టర్ చేరు స్వామి, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డబ్బా గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ



*జగిత్యాల్, నవంబర్ 6, ప్రజాజ్యోతి*

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలను ఎంఈఓ బండారి మధు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు వంటగది స్టోర్ మరియు బాత్రూంలను తరగతి గదులను సురక్షిత మంచినీటిని పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చదువులో విద్యార్థినిలు ముందంజలో ఉండాలని ఉండేలా మీరు మీవంతు ప్రయత్నం చేయాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు. పాఠశాలలో వసతులు బాగానే ఉన్నా విద్యార్థుల సంఖ్య తక్కువ ఉన్నారని వచ్చే విద్యాసంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలియజేశారు. అనంతరం హెడ్మాస్టర్ రమేష్ ఉపాధ్యాయ బృందం మరియు డబ్బా గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు దేశట్టి జీవన్ ఎంఈఓ ను ఘనంగా సన్మానించారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## సైబర్ క్రైమ్ ఏసీపీ నర్సింహా రెడ్డి

కరీంనగర్ క్రైం, నవంబర్ 06, ప్రజాజ్యోతి




సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ సైబర్ క్రైమ్ ఏసీపీ నర్సింహా రెడ్డి తెలిపారు, సైబర్ జాగృతి దివస్ సందర్భంగా బుధవారం కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సిటిజెన్ రిటైర్డ్ ఉద్యోగులకు సైబర్ నేరాల పట్ల ఏర్పాటు చేసిన అవగహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏసీపీ నర్సింహా రెడ్డి హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అవగాహనారాహిత్యం వల్లే అపరిచితుల ఫోన్ కాల్స్, మెసేజ్ లకు స్పందించి వారి ఖాతాల్లోని డబ్బును కోల్పోతున్నారన్నారు, ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్ లలో ఓటీపీ, ఓఎల్ ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీ లను అప్ డేట్ చేయమని వచ్చే మెసేజ్లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్ ఫ్రీనంబర్ కుడయల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ ఏ మోహన్ రెడ్డి, రిటైర్డ్ మాజీ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు హరిప్రసాద్, మోహన్ రెడ్డి, కేశవరెడ్డి, రిటైర్డ్ డిఫెన్స్ అధికారి మోహన్ ,సుమారు 100 మంది రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# క్రీడలతో విద్యార్థులకు నైపుణ్య అభివృద్ధి :ఎమ్మెల్యే

సుల్తానాబాద్, నవంబర్ 6 ( ప్రజా జ్యోతి ):

క్రీడల పోటీలతో క్రీడాకారుల నైపుణ్యం అభివృద్ధి చెందుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. సుల్తానాబాద్ మండలం లోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అండర్ 17 బాల బాలికల ఖో ఖో పోటీలను బుధవారం స్థానిక నాయకులతో, వ్యాయామ ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి తదుపరి పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, క్రీడలకు పుట్టినిల్లు అయిన సుల్తానాబాద్ లో రానున్న రోజుల్లో క్రీడల్లో రాణించి ఈ ప్రాంతానికి క్రీడాకారులు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. గెలుపొందిన క్రీడాకారులకు అతిథులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో మాధవి, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి శ్రీనివాస్, పేట అధ్యక్షుడు సురేందర్, కార్యదర్శి దాసరి రమేష్, సాయిరి మహేందర్, బిరుదు



కృష్ణ, ప్రిన్సిపల్ శౌరెడ్డి, పీడీలు దాసరి ప్రసాద్, సంధ్య, రాజ్ కుమార్, బిల్లు మధుకర్, భాస్కర్, ఇక్బాల్, ఆజ్జు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులే లక్ష్యంగా సైబర్ కేటుగాళ్ల ఫోన్ కాల్స్

## సీనియర్ సిటిజన్ లు అప్రమత్తంగా ఉండాలి

## రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్

గోదావరిఖని, నవంబర్ 6(ప్రజాజ్యోతి )



వృద్ధుడే లక్ష్యంగా సైబర్ నేరస్తులు చెరరేగిపోతున్నారని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ తెలిపారు. సైబర్ నేరాలను పరిశీలిస్తే బాధితుల్లో వృద్ధులే ఎక్కువగా ఉంటున్నారని ,దాంతో వారిని చైతన్యపరచాలని ఉద్దేశ్యం తో సైబర్ జాగృకత దివాస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిపి వెల్లడించారు. దీనిలో భాగంగా డిజి షికా గోయల్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరమణ ఆధ్వర్యంలో బుధవారం ఎన్టీపీసీ మిలీనియం హల్ లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై సీనియర్ సిటిజన్ లను ఉద్దేశించి మాట్లాడారు. ఇంటర్నెట్ ద్వారా జరుగుతున్న మోసాలపై అవగాహన ఉండాలని, సీనియర్ సిటిజన్ల పదవీ విరమణతో వచ్చిన గ్రాట్యూటీ, ఇతర సేవింగ్స్ కారణంగా వీరి ఖాతాల్లో పెద్ద మొత్తంలో డబ్బుండే అవకాశముందని, ఇంకొందరు స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు పెడుతుంటారని బ్యాంకు ఖాతాలో చాలా పొదుపులు ఉంటాయని, సీనియర్ సిటిజన్ లకు సాంకేతిక పరిజ్ఞానం పై తక్కువ జ్ఞానం ఉంటుందని మోసం చేయడం సులభం అని సైబర్ క్రిమినల్స్ సిటిజన్స్ ను టార్గెట్ చేస్తున్నారన్నారు. స్టాక్ మార్కెట్, హోంలోన్స్, ఇన్సూరెన్స్, వర్క్ ఫ్రమ్ హోమ్ పేర్లతో మాయమాటలు చెప్పి మోసలకు పాల్పడుతున్నారని తెలిపారు. తాము పంపించే వీడియో లింకులకు లైక్ కొడితే చాలు ఊహించనంత డబ్బు వస్తుందని, అమ్మాయిలతో వీడియో కాల్ చేయించి అవతలి వ్యక్తి దాన్ని రిసీవ్ చేసుకోగానే రికార్డు చేసి బెదిరించి డబ్బులు అడగడం డబ్బు ఇవ్వపోతే వీడియోలను సోషల్ మీడియాలో అప్ లోడ్ చేస్తామని బెదిరింపులకు పాల్పడడంతో భయపడి చాలామంది డబ్బులు ఇస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న నేరాల తీరు పై అవగాహన పెంచుకోవాలని, సంబర్ల నుంచి పోన్ కాల్స్ వస్తే సమాచారం ఇవ్వొద్దని, వాట్సప్ వీడియో కాల్స్ పై అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ మోసపోతే వెంటనే 1930 నంబరుకి ఫోన్ చేయాలని సిపి సూచించారు. క్రెడిట్ /డెబిట్ కార్డ్ నంబర్ లు, పాస్ వర్డ్ లు, ఓటిపి మొదలైన వ్యక్తిగత వివరాలను ఎవ్వరికి చెప్పకూడదన్నారు. కొందరు ఫేస్ బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉంటున్నారని, తమ పిల్లలు వతర కుటుంబ సభ్యుల వివరాలను, ఫొటోలను పేస్ బుక్ లో పెట్టవద్దన్నారు. ఇలాంటి వాటి నుంచీ నేరగాళ్లు సమాచారం సేకరిస్తున్నారని, ఫ్రీ వైఫైని ఉపయోగించడం మానుకోవలని, సోషల్ మీడియా ఖాతాలను ఉపయోగిస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉందాలని, ప్రైవేట్ వ్యక్తిగత సమాచారాన్ని పబ్లిక్ గా ఆన్ లైన్ లో భాగస్వామ్యం చేయవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే, ఆన్ లైన్ కార్యకలాపాలలో సహాయం చేయడానికి సమాచారం ఇవ్వడానికి ఎల్లప్పుడూ నమ్మిన వ్యక్తులకు మాత్రమే పూర్తి వ్యక్తి గత సమాచారం ఇవ్వాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. రుణాలు ఇప్పిస్తామంటూ ఎవరైనా డబ్బులు తీసుకున్నా, వీడియోలతో బ్లాక్ మెయిల్ చేసినా, జాబ్ ఫ్రం హోం, ఇతర సైబర్ మోసలకు పాల్పడితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, ఎంత త్వరగా ఫిర్యాదు చేస్తే అంత త్వరగా నిందితులను పట్టుకునే అవకాశాలుంటాయని సీపీ కోరారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, సీనియర్ సిటిజన్ పిటి స్వామి, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్



చిగురుమామిడి, నవంబర్ 06 (ప్రజాజ్యోతి )

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం, పీ హెచ్ సీ ని తనిఖీ చేసిన కలెక్టర్.. జిల్లాలోని చిగురుమామిడి మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ ఐఏఎస్ అజయ్ యాదవ్ తో కలిసి ఫార్మసీ రూమ్, ఐపీ వార్డు, ఓపీ వార్డులు, ల్యాబ్, లేబర్ రూమ్ పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్ లో మందుల వివరాలు పక్కాగా నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని.. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. వైద్యాధికారి సందీప్ రెడ్డి, స్టాఫ్ నర్స్ సునీత, ఫార్మసిస్ట్ లీలా తదితరులు ఉన్నారు.

# సర్వేకు ఏర్పాట్లు పూర్తి

## – ఎంపీడీఓ బద్రి. శైలజా రాణి



రామగిరి, నవంబర్ 06 (ప్రజాజ్యోతి ):

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కొరకు రామగిరి మండలంలో బుధవారంతో ఏర్పాట్లు పూర్తయినట్లు ఎంపీడీఓ బద్రి.శైలజా రాణి తెలిపారు. మండలంలో నిర్వహించే సర్వే కొరకు 13,900 కుటుంబాలను గుర్తించి వారి ఇళ్ళకు స్టిక్కెర్స్ అతికించడం పూర్తయిందాన్నారు. ఈ నెల 9వ తేది నుండి పూర్తి స్థాయిలో 11 మంది సూపర్వైజర్లు, 106 మంది ఎన్యూమరేటర్స్ సర్వే నిర్వహణలో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

# స్టిక్కర్ల కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్

చొప్పదండి, నవంబర్ 6 ( ప్రజా జ్యోతి ):

కుటుంబ సర్వేలో భాగంగా చొప్పదండి లో స్టిక్కర్ల కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, ప్రత్యేక అధికారి ప్రియదర్శిని, కమిషనర్ నాగరాజు బుధవారం ప్రారంభించారు. ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి ,రాజకీయ, కుల సర్వే నిమిత్తం 6వ తేదీ నుంచి 8 వరకు స్టిక్కర్లు అంటించే కార్యక్రమం ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. 9వ తేదీ నుండి ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేస్తారని పేర్కొన్నారు. ఎన్యూమరేటర్ లకు ప్రజలు సహకరించాలన్నారు. కుటుంబ సభ్యుల వివరాలు సక్రమంగా నమోదు చేసేందుకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, భూమి పాస్ పుస్తకాలు తదితర వివరాలు తమ వద్ద ఉంచుకోవాలని అన్నారు.



## కాంగ్రెస్ పెట్టిన ఆరు గ్యారెంటీల పై జీర్ణించుకోలేక పోతున్న టిఆర్ఎస్ బిజెపి



ఇల్లందకుంట, నవంబర్ 06, (ప్రజా జ్యోతి )

బుదవారం రోజున ఇల్లంతకుంట మండల కేంద్రంలో లోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెం సారంగపాణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ రామకృష్ణ, మాజీ ఎంపిటిసి ఎక్కటి సంజీవ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్, బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ పథకాల అమలు తీరుకు వస్తున్న ఆదరణను జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారు బీఆర్ఎస్ పదేళ్లలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి హానాడు రైతులకు రుణమాఫీ చేయలేనివారు, ఈరోజు రైతుల గురించి మొసలి కన్నీరు కార్చడం సిగ్గుచేటు బడుగు బలగైన వర్గాలతో పాటు సబండవర్ణాలకు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్నటువంటి ఆరు గ్యారంటీలు కచ్చితంగా ప్రతి ఇంటికి చేరుతాయి కాబట్టి బీఆర్ఎస్ పార్టీ ఉనికి లేకుండా పోతుందని భయంతో కావాలనే ప్రభుత్వం వడ్లు కొనడం లేదని రైతులను ఉసిగొల్పే ప్రయత్నం చేస్తున్నారు. పద్ధతి మార్చుకోకపోతే రానున్న రోజులలో మిమ్మల్ని రైతులు తన్ని తరిమి రోజు వస్తుంది ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అమలు చేసేపథకం సమగ్ర కులగణన తో ఆరు గ్యారంటీలు ప్రతి అర్హునికి అందించేలా మా కాంగ్రెస్ నాయకులం అందరం కంకణబద్ధులమై చేరవేసేందుకు ముందుంటామని తెలియజేస్తూ మరొకసారి మా సీఎం రేవంత్ రెడ్డి గారి పైన పొన్నం ప్రభాకర్ గారి పైన కాంగ్రెస్ నాయకుల పైన అచ్చోసిన ఆంబోతులా వ్యవహరిస్తున్న హుజురాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు వ్యవహరించే మార్చుకోకపోతే వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా టిఆర్ఎస్ బిజెపి నాయకులను హెచ్చరిస్తున్నాం అన్ని అన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కనుమల్ల రామకృష్ణ, పెద్ది కుమార్ ఉప్పులా,యిలారెడ్డి ,ఉడత రత్నాకర్ ,బొమ్మ శ్రీనివాస్ ,బండి మల్లయ్య, రాజబాబు ,లింగయ్య రమేష్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### ఇంచార్జీ కమిషనర్ ఆర్వీ కర్ణన్



జగిత్యాల్, నవంబర్ 6 ( ప్రజా జ్యోతి )

రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో ఎలాంటి అలసత్వం వహించకుండా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం రోజున కొడిమ్యాల మండలంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి పరిశీలించారు. కుటుంబ నిర్ధారణ వివరాలు తప్పులు లేకుండా సేకరించి నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. సర్వే పూర్తి అయిన తర్వాత ఇంటి గోడకు స్టిక్కర్ తప్పనిసరిగా అంటించాలని, సర్వేలో అలసత్వం వహించరాదని పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం రామన్నపేట గ్రామంలో పల్లె దవాఖానను పరిశీలించారు. ఈ సందర్భంలో సిబ్బందితో మాట్లాడుతూ గ్రామస్తులకు అందిస్తున్న వైద్య సేవలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫార్మసిని చెక్ చేసి మందుల యొక్క వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన మందులు సరఫరా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, ఆర్డిఓ మధు సుధన్, DMO, DRDO రఘు వరన్, ఎమ్మార్వో, ఎంపీడీవో, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకై వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలి

### చిగురుమామిడి ప్రభుత్వాసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..

### విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు..

చిగురుమామిడి, నవంబర్ 06, (ప్రజాజ్యోతి )



సమగ్ర కుటుంబ సర్వేకై ఇండ్లకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంతో పాటు రేకొండ గ్రామంలో ని పలు ఇళ్లకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను కలెక్టర్, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ రిశీలించారు. చిగురుమామిడి మండలం రేకొండ గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దమ్మపల్లి గ్రామంలోని 13వ వార్డులో, చిగురుమామిడి మండల కేంద్రంలోని 10వ వార్డులో ఇళ్లకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను పరిశీలించారు. అనంతరం చిగురుమామిడి ప్రభుత్వాసుపత్రిని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని , అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఈనెల 6నుండి 8వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం సర్వేకు ప్రభుత్వం రూపొందించిన సుమారు 75కాలంలలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదారు పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకుని ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని సూచించారు. సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు, లేదా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు. సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని, ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే విషయంలో అనుమానాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. సర్వేకు అవసరమైన వివరాలను అందుబాటులో ఉంచుకోవాలని యజమానులకు వివరించి చెప్పాలని పేర్కొన్నారు. చిగురుమామిడి ఎంపీడీవో మధుసూదన్, ఆర్ఐ సంతోష్, కార్యదర్శులు అజయ్ కుమార్, రమేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## రామగుండం కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించిన బిఆర్ఎస్

గోదావరిఖని , నవంబర్ 6(ప్రజాజ్యోతి )

కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ఆరోపిస్తూ టిఆర్ఎస్ ఆందోళనకు దిగింది. బుధవారం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించారు. కార్పొరేషన్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ చిరు వ్యాపారులు , దుకాణ సముదాయాలను, బిఆర్ఎస్ పార్టీ నాయకులను టార్గెట్ చేస్తూ కూల్చివేస్తున్నారని మండిపడ్డారు. కూల్చివేతలు ఆపకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. చిరువ్యాపార్ధులకు ఎలాంటి సమాచారం లేకుండా అకారణంగా కుల్చివేతలు చేస్తున్నారన్నారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలంటే బాధితులకు న్యాయం చేసిన తర్వాతనే రోడ్ల వేడల్పు చేపట్టాలని, రామగుండంలో అరాచక పాలన సాగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతాన్ని స్మశానం చేస్తారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే ప్రజలు బయపడే పరిస్థితి నెలకొందని, కాంగ్రెస్ నాయకులు చెప్పినట్టుగా కార్పొరేషన్ అధికారులు చేస్తున్నారని, అధికారులు తమ పద్ధతి మార్చుకోకపోతే ప్రజల నుండి తిరుగుబాటు తప్పదని చందర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు పెంట రాజేష్, పాముకుంట్ల



భాస్కర్, కల్వచర్ల కృష్ణవేణీ, బాదె అంజలి శివకుమార్, శ్రీనివాస్ కవిత సరోజిని, నాయకులు అచ్చే వేణు, నారాయణ దాసు మారుతి, బోడ్డుపల్లి శ్రీనివాస్, తోకల రమేష్, సట్టు శ్రీనివాస్, నూతి తిరుపతి, శంకర్, సదానందం , మెతుకు దేవరాజ్, నూతి తిరుపతి, దొమ్మెటీ వాసు ,చల్లగురుగుల మెగిళి, ముద్దసాని సంధ్యా రెడ్డి , ఇరుగురాళ్ల శ్రావన్, రామరాజు వెంకన్న వెంకటస్వామి, అనంద్ ,కొడిరామకృష్ణ ,అల్లం ఆయులయ్య పాల్గొన్నారు.

## డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు

### కేంద్రాన్ని ప్రారంభించిన తహసిల్దార్ రాణి

ఇల్లందకుంట : నవంబర్ 6: ( ప్రజా జ్యోతి )

ఇల్లందకుంట డీసీఎంఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తాసిల్దార్ రాణి. ఈ సందర్భంగా తాసిల్దార్ రాణి మాట్లాడుతూ రైతులు వడ్లు ఆరబెట్టి తరువాత కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు పొందాలని కోరారు రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నాగరాజు వరి ధాన్యం కొనుగోలుదారులు, రైతులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## పట్టభద్రుల ఓటరు నమోదు గడువు పెంచండి

### రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి నరేందర్ రెడ్డి వినతి



కరీంనగర్ బ్యూరో, నవంబర్ 6, (ప్రజాజ్యోతి )

మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియకు నేటితో గడువు ముగియడంతో ఓటు నమోదు చేసుకొని వారి కోసం గడువు పెంచాలని బుధవారం హైదరాబాద్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" డా.వి. నరేందర్ రెడ్డి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కలిసి వినతి పత్రం సమర్పించారు.

# కాలువల నిర్మాణం కోసం రైతులు సహకరించాలి..

## మండలంలో కెనాల్ నిర్మాణం కోసం 230ఎకరాలు సర్వే

## గ్రామసభల్లో కరీంనగర్ ఆర్డీవో కే మహేశ్వర్ వెల్లడి

## బొమ్మనపల్లి,ఉల్లంపల్లి, కొండాపూర్ గ్రామాల్లో గ్రామసభలు



**చిగురుమామిడి, నవంబర్ 06 (ప్రజాజ్యోతి):**

గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా తీస్తున్న కాలువల నిర్మాణం కోసం రైతులు సహకరించాలని కరీంనగర్ ఆర్డిఓ కే మహేశ్వర్ కోరారు.కెనాల్ భూసేకరణ నోటిఫికేషన్ పై బుధవారం చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి, ఉల్లంపల్లి,కొండాపూర్ గ్రామాల్లో ఆర్డిఓ కే మహేశ్వర్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా చిగురుమామిడి మండలంలో కాలువల నిర్మాణం కోసం దాదాపు 230ఎకరాల భూమిని సర్వే చేసినట్లు పేర్కొన్నారు.డి 4ఉపకాలువల నిర్మాణంలో భాగంగా బొమ్మనపల్లి గ్రామంలో 31మంది రైతులకు చెందిన 8ఎకరాల 24గుంటలు భూమి,ఉల్లంపల్లి గ్రామంలో 11మందికి చెందిన 4ఎకరాల 15గుంటలు భూమి,కొండాపూర్ గ్రామంలో 10రైతుల నుండి 3ఎకరాల 7గుంటల భూములను కాలువల కోసం సర్వే చేసినట్లు ఆర్డీవో పేర్కొన్నారు.కాలువల నిర్మాణం కోసం రైతులు సహకరిస్తే యుద్ధ ప్రాతిపదికన గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేందుకు అధికారులు పూర్తి చర్యలు తీసుకుంటున్నారని ఆర్డిఓ రైతులకు తెలిపారు.ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు నిరంతరం పనిచేస్తున్నారని ఆర్డీవో గుర్తు చేశారు.కాలువల నిర్మాణంలో భాగంగా సేకరించిన భూముల్లో ఎవరికైనా ఏమైనా ఇబ్బందులు,సమస్యలు, సందేహాలు, తప్పులు ఉన్నట్లయితే ఉంటే కరీంనగర్ ఆర్డిఓ కార్యాలయంలో లిఖితపూర్వకంగా ఇస్తే సరిచేస్తామని రైతులు ఎవరు ఆందోళన పడవలసిన అవసరం లేదన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ రాములు,స్పెషల్ ఆఫీసర్ సువిశాల,ఆర్ ఐ అరుణ్,గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి,పాల్గొన్నారు.

# గతం మరిచిపోయి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

## గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనపై మాట్లాడని ఎమ్మెల్యే

## కాంగ్రెస్ మంత్రుల ఎమ్మెల్యే ల ని విమర్శ చేయడమే కౌశిక్ రెడ్డి పని

## టీపీసీసీ సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి



**జమ్మికుంట, నవంబర్ 6, (ప్రజాజ్యోతి):**

హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రతి విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి పొన్నం ప్రభాకర్ ను అమర్యాదగా విమర్శించడం మానుకోవాలని లేదంటే హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని టీపీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి అన్నారు..జమ్మికుంట పట్టణంలోని టీపీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కృష్ణారెడ్డి మాట్లాడుతూ హుజూరాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అసత్య ప్రచారం చేస్తున్నారని గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన పథకాలను ఏవి సక్రమంగా అమలు చేశారో చెప్పాలని అన్నారు..కాంగ్రెస్ పార్టీ మంత్రులను ఎమ్మెల్యేను పదేపదే ముఖ్యమంత్రిని మంత్రులను ద్వేషించడం సరికాదని పాడి కౌశిక్ రెడ్డి ఒకసారి రెడ్ బుక్కు అని ఓసారి బ్లాక్ బుక్ పెట్టామని ఈ రెండు బుక్కులు నీకే కాదు మాకు కూడా తెలుసు అని కాంగ్రెస్ పార్టీ ఇది వారికే రెడ్ బుక్ పెట్టామని అని అన్నారు.. పాడి కౌశిక్ రెడ్డి చాలా కాలం నుంచి టిఆర్ఎస్ పార్టీలో నాయకత్వం వహించినట్టు భ్రమలో ఉన్నారని నాలుగు సంవత్సరాలకు వచ్చే ఎన్నికలను ఇప్పుడే వచ్చినట్టుగా నేనే పెద్ద నాయకుడిని 30 మంది టిఆర్ఎస్ ఎమ్మెల్యేలల్లో ఈయన ఒక ఎమ్మెల్యే అని అన్నారు... గత ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలోఏ ఒక్కరోజు కొనుగోలు కేంద్రాల్లో వడ్లు లేకుండ కొన్నామని కాంగ్రెస్ ప్రభుత్వం లో కళ్ళ లల్లో వడ్లు ఉన్నాయని అనడం ఆశ్చర్యాన్ని గురిచేస్తుందన్నారు.. బుధవారం ఆబాది జమ్మికుంట గుండ్ల చెరువులో చేపపిల్లల పంపిణీ కార్యక్రమంలో గత ప్రభుత్వం పంపిణీ చేసిన చేపపిల్లలకు అంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సంవత్సరం తక్కువ చేప పిల్లలు పంపిణీ చేశారు అనడం విడ్డూరంగా ఉందని అన్నారు.. అసలు చేపల గురించి నీకు ఏమి తెలుసో చెప్పాలని అసలు చేపలు ఎన్ని రకాలు ఉంటాయో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి తెలుసా అని ఎద్దేవా చేశారు.. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన ఆరోపణలు చేస్తే మాత్రం ఊరుకునేది లేదని నువ్వు కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు టిఆర్ఎస్ పార్టీ తీరుపై కాంగ్రెస్ పార్టీ అప్పటి ఎమ్మెల్యే ఉత్తంకుమార్ రెడ్డిని తీసుకువచ్చి ఇల్లందకుంట మండల కేంద్రంలో రోడ్డుపైన ధర్నాలు చేసిన విషయం మర్చిపోయినావా ధర్నాలు చేసిన వీడియోలు ఫోటోలు నా దగ్గర ఉన్నాయి చూపించమంటావా అని పత్తి కృష్ణారెడ్డి సవాల్ విసిరారు.. ఈ కార్యక్రమం లో ఇల్లందకుంట దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ దేశిని కోటి, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, జమ్మికుంట టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రం సతీష్ రెడ్డి, ఇల్లందకుంట మండల అధ్యక్షులు ఇంగిలే రామారవు, వీణవంక మండల అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, జమ్మికుంట కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పరశురాం రావు, మానుపాటి సూర్య,ఎండి సలీం,కర్ర తిరుపతిరెడ్డి, ఈదునూరి పైడికుమార్,వంగరామకృష్ణ, జున్నుతుల మధుకర్ రెడ్డి, ముద్దమల్ల రవి, పాతకాల అనిల్ , శ్రీపాల్ రెడ్డి, లింగారావు, నరెడ్ల వినోద్ రెడ్డి, ఇల్లందకుంట మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొడం రజిత, శ్రీనివాస్,తోట స్వప్న, గొడుగు మానస, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక

**చొప్పదండి,నవంబర్ 6 (ప్రజా జ్యోతి):**

రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు స్కూల్ డైరెక్టర్ కల్నల్ కేసిరావు తెలిపారు. అండర్ 17గ్రూపులో సవరపు,నరేష్,విజయ్ కుమార్,అరవింద్,రామ్ సుధీర్ ,వర్షిత్ కుమార్ ఎంపికయ్యారు. కాగా అండర్ 14 గ్రూపులో శ్రీ సాయి, అజయ్ ,పునీత్ చంద్ర, చంద్రశీల, శశివదన్, మహేష్ సహూ మహారాజ్ ఎంపికయ్యారు. మొత్తం 13 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల టోర్నమెంట్ కు ఎంపికైనట్లు వివరించారు. కరీంనగర్లో బుధవారం జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయి పోటీల్లో వీరు విజయ సాధించి రాష్ట్రపోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి అలుగు వర్షిని,డైరెక్టర్ కేసిరావు,ప్రిన్సిపాల్ కాళహస్తి అభినందించారు. రాష్ట్రస్థాయి టోర్నమెంట్ లో కూడా వీరు విజయం సాధించాలని ఆకాంక్షించారు.



# అనుమతి లేని ఇసుక లారీపై కేసు నమోదు



**మెట్ పల్లి, నవంబర్ 6, ప్రజా జ్యోతి**

పట్టణంలోని సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో ఎంఆర్ఓ ఆదేశానుసారం ఎమ్మార్వో ఆఫీసులో పనిచేయుచున్న రాజకుమార్ మరియు సిబ్బంది తో పట్టణ శివారులో వట్టివాగు వద్ద వాహనాలు తనిఖీ చేయుచుండగా కోరుట్ల వైపు నుండి నిజామాబాద్ వైపు లారీ ఎం.హెచ్ 43 వై 9494 గలది అనుమానస్పదంగా వచ్చుచుండగా అట్టి లారీని ఆపి తనిఖీ చేయగా అందులో ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా ఇసుక ఉండగా అట్టి లారీ డ్రైవర్ను విచారించగా పేరు ఆలకుంట కుమార్ నివాసం ఆర్మూర్ అని తెలుపుతూ, తాను కథలాపూర్ నుండి అక్రమంగా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను దొంగతనంగా తీసుకొని వచ్చుచుండగా అట్టి ఇసుకతో ఉన్న లారీని మరియు లారీ ఓనర్ కం డ్రైవర్ ను తదుపరి చార్య నిమిత్తం పట్టణ పోలీస్ స్టేషన్ లో అప్పగించగా మండల రెవెన్యూ ఆఫీస్ సిబ్బంది రాజకుమార్ తో దరఖాస్తు తీసుకొని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ నిరంజన్ రెడ్డి కేసు నమోదు చేయడం జరిగినది.

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో ఎంపికైన దుబాసి శివ చరణ్ తేజ



**ముత్తారం, నవంబర్ 06 (ప్రజాజ్యోతి)**

మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మంథని గురుకుల పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్నా చరణ్ తేజ ఖో ఖో విభాగంలో అండర్ -14లో అసాధారణమైన ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో నిర్వహించబోతున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలకు ఎంపిక అయ్యాడు జిల్లా స్తాయి ఖో ఖో విభాగంలో పాటశాల జట్టు ప్రథమ స్థానం కైవసం చేసుకుంది, రాష్ట్ర స్తాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పీడీ రమేష్ , పీఈటీ పుష్పాలతను , ప్రిన్సిపాల్ శ్రీనాథ్ అభినందించారు క్రీడా పోటీల్లో ప్రతిభ కనభరిస్తే ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్ ఉంటుందని ఆయన వివరించారు తమ కుమారుడు రాష్ట్ర స్తాయి పోటీలకు ఎంపిక అయిన సందర్భంగా చరణ్ తేజ తల్లి తండ్రులు దుబాసి.సత్యనారాయణ సులోచన మరియు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేసారు రాబోయ్యే రోజుల్లో ఇంకా ఉన్నత శికరాలను అధిరోహించాలని పలువురు గ్రామస్తులు అభినందనలు

# ఘనంగా నల్ల మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**సుల్తానాబాద్, నవంబర్ 6 (ప్రజా జ్యోతి)**

నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి జన్మదిన సందర్భంగా బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అభిమానులు పలువురు పాల్గొన్నారు